# ఆరు గ్యారెంటీల పేరిట మోసగాళ్లు వస్తున్నారు

- దళితబంధుపై అపోహలు వద్దు
- ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రెడ్డిగూడెం, కేశవాపురంలో 30 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక





తల్లాడ: రెడ్డిగూడెంలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సండ్ర, మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

తల్లాడ, అక్టోబర్ 8: 55 ఏళ్ల పాటు కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆరు స్కీంల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కేశవాపురంలో సీసీరోడ్లు, గ్రావెల్‌రోడ్లు, నర్సింహారావుపేటలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవాలు, గోపాలపేటలో ఎస్సీ కమ్యూనిటీహాల్ శంకుస్థాపన, బాలపేటలో రూ.75 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సండ్ర మాట్లాడుతూ 55 ఏళ్లలో ప్రజాసంక్షేమం కోసం గుర్తుకు రాని స్కీంలు ఇప్పుడు ఎందుకు గుర్తుకు వచ్చాయో ఒక్కసారి అధికారం ఇవ్వాలంటూ వస్తున్న మాయమాటలు నమ్మవద్దని, అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు అడిగినన్ని ప్రజలు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ 11 సార్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో దేశమే ఆశ్చర్యపడేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారన్నారు. ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. దళితబంధుపై చేసే అపోహలు నమ్మవద్దని, అర్హులందరికీ వర్తింప చేస్తామన్నారు. అడిగిన వెంటనే నియోజకవర్గం మొత్తానికి సీఎం కేసీఆర్ దళితబంధు మంజూరు చేశారన్నారు. సాగర్ జలాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఎడమ కాలువకు నీళ్లు వదిలారన్నారు. పాలేరు నుంచి వచ్చిన నీటితో రెండు తడులు పంటలకు అందిస్తామన్నారు. కేశవాపురంలో చావా ప్రసాద్ జ్ఞాపకార్థం నిర్మించిన అభివృద్ధి భవనాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభించారు. తల్లి జ్ఞాపకార్థం కూతుళ్లు భవనం నిర్మించి గ్రామాలకు అప్పగించడం అభినందనీయమన్నారు. ప్రసాద్ కూతురు ఝాన్సీని సన్మానించారు.

**నర్సింహారావు కుటుంబాన్ని పరామర్శ**

మండలంలోని నర్సింరావుపేటలో ఇటీవల మృతిచెందిన కోసూరి నర్సింహారావు కుటుంబాన్ని సండ్ర పరామర్శించి నర్సింహారావు చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్‌లు వనిగండ్ల అలైఖ్య, బద్ధం నిర్మల, కోసూరి వెంకటనరసింహారావు, నల్లమోతు మోహన్‌రావు, శీలం కోటారెడ్డి, జొన్నలగడ్డ కిరణ్, వనిగండ్ల అశోక్, కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ ఆదూరి వెంకటేశ్వర్లు, వరపర్ల ఉదయ్, దూపాటి నరేష్‌రాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, నున్నా తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం**

తల్లాడ, అక్టోబర్ 8: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్డిగూడెంలో సర్పంచ్ బద్ధం నిర్మల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు, కేశవాపురంలో సర్పంచ్ వనిగండ్ల అలైఖ్య ఆధ్వర్యంలో సీపీఎంకు చెందిన ఐదు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి సండ్ర గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సండ్ర మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా దళితులకు పూర్తి సబ్సిడీతో రూ.10 లక్షలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దళితులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. దళితబంధు పథకాన్ని సత్తుపల్లి నియోజకవర్గానికి కేటాయించినందుకు దళితులు ప్రత్యేకంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్రకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, సర్పంచ్‌లు బద్ధం నిర్మల, వనిగండ్ల అలైఖ్య, శీలం కోటారెడ్డి, జొన్నలగడ్డ కిరణ్, బద్ధం కోటిరెడ్డి, వనిగండ్ల అశోక్, మాధవరావు, దూపాటి నరేశ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లి టౌన్: కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర, ఎంపీపీ దొడ్డా హైమావతి

**మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 8: మైనార్టీల సంక్షేమానికి సర్కారు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఆదివారం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తూరు రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని 92 మంది ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు, 32 మంది లబ్ధిదారులకు మైనార్టీలకు అందిస్తున్న రూ.లక్ష చెక్కులను అందజేసి మాట్లాడారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసి ఉన్నతమైన విద్యను అందిస్తుందని చెప్పారు. షాదీముబారక్ పథకం కింద రూ.లక్ష ఇస్తూ సీఎం కేసీఆర్ భరోసా కల్పిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించి పట్టం కట్టాలని సండ్ర కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి, వేంసూరు ఎంపీపీలు దొడ్డా హైమావతి, పగుట్ల వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు చాంద్‌పాషా, మట్టా ప్రసాద్, నాయకులు రఫీ, మల్లూరు అంకమరాజు, వేంసూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే సండ్ర పర్యటన

కల్లూరు, అక్టోబర్ 8: ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవా రం ఉదయం 9 గంటలకు కొత్త ఎర్రబోయినపల్లి, 10 గంటలకు లింగాల, 11 గంటలకు కొర్లగూడెం, 11.30 గంటలకు పేరువంచ, 12.30 గంటలకు ముగ్గు వెంకటాపురం, 2.30 గంటలకు కప్పలబంధం, 3 గంటలకు పాయపూర్, 3.30 గంటలకు ముచ్చవరం, 4.30 గంటలకు ఓబులరావుబంజర్, 5 గంటలకు యజ్ఞనారాయణపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై పర్యటనను జయప్రదం చేయాలని రామారావు కోరారు.

## రేషన్ బియ్యం పట్టివేత

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 8: మండలంలోని గంగారంలో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని సీఐ మోహన్‌బాబు ఆధ్వర్యంలో పట్టుకుని కేసునమోదు చేసిన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. గంగారం గ్రామానికి చెందిన సతీశ్ ఇంట్లో 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారనే సమాచారంతో సీఐ మోహన్‌బాబు దాడిచేసి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లయ్ డీటీ సత్యనారాయణకు అప్పగించి 6ఏ కేసునమోదు చేశారు.

## కార్మికులకు వైద్యపరీక్షలు

తల్లాడ, అక్టోబర్ 8: తల్లాడ రైతువేదికలో కార్మిక కార్డులు కలిగి ఉన్న కార్మికులకు ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్, ఖమ్మానికి చెందిన వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్డులు లేని వారికి నూతన కార్డులు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, ప్రవీణ్, సంపత్, అశోక్, రాజ్యలక్ష్మి, పద్మ, రాజేశ్, అనిల్, సాయితేజ, గోపి, వలంటీర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మంగాపురంలో ఎంపీ నామాకు ఘనస్వాగతం





ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌కు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు, ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

కొణిజర్ల, అక్టోబర్ 8: మండలంలోని మంగాపురంలోని డీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సిద్ధిక్‌నగర్ క్రాస్‌రోడ్డు నుంచి మంగాపురం వరకు ఓపెన్‌టాప్ జీపులో ఖమ్మం ఎంపీ నామా, బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్, గిరిజన మహిళల నృత్యాలతో ర్యాలీగా తరలివచ్చారు. తీగలబంజర సమీపంలో స్థానిక మహిళలు వారిద్దరికీ హారతిచ్చి బొట్టు పెట్టి స్వాగతం పలికారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

**గ్రామాల వారీగా సమీక్ష**

డీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన అనంతరం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు సమక్షంలో మండలంలోని 27 పంచాయతీలకు సంబంధించి గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఏఏ గ్రామంలో పార్టీల వారీగా బలమెంత అనే అంశంపై కూలంకుశంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులకు పలు సూచనలు చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీ నామా

## కొనసాగుతున్న దళితబంధు సర్వే



పెనుబల్లిలో దళితబంధు సర్వే చేస్తున్న సిబ్బంది

పెనుబల్లి, అక్టోబర్ 8: మండలంలో దళితబంధు సర్వే మూడోరోజు ఆదివారం కొనసాగింది. మండలంలో అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్వే చేశారు. లబ్ధిదారులు, దళితబంధు యూనిట్లు వివరాలు, లబ్ధిదారుల సమగ్ర నివేదికను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత




బియ్యం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పెనుబల్లి, అక్టోబర్ 8: మండలంలోని వీఎం బంజర ఎస్సీ కాలనీకు చెందిన నడ్డి సింహాచలం కుటుంబానికి లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర వారి ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో ట్రెజరర్ పొన్నగంటి వినాయక ప్రసాద్, క్లబ్ బాధ్యులు నాళ్ల జయరాం, పెరుమాళ్ల రామారావు, ఖాజామస్తాన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం



అల్పాహారం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

సత్తుపల్లి, అక్టోబర్ 8: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ఆదివారంతో 100వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి బస్టాండ్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, సహాయకులు, భవన నిర్మాణ కార్మికులు, పేదలకు సీఐ మోహన్‌బాబు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు దొడ్డా కృష్ణయ్య, తోట రమేశ్‌బాబు, శ్రీనివాసరావు, మందపాటి ప్రభాకర్‌రెడ్డి, దారా కృష్ణారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, గుప్త, చల్లగుళ్ల అప్పారావు, గండ్ర సోమిరెడ్డి, పసుమర్తి గోపాలరావు, జంగా సత్యనారాయణ, రవి, దామోదర్‌రెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.